మహా సిటీ

# నమస్తే NRI.నెట్

World Digital News Portal For NRI Telugus

జూలై, 2021 సంపుటి 11, సంచిక 2

www.namastenri.net



ప్రతి మహిళకు 'దిశ' అత్యావశ్యకం : సీఎం జగన్

7వ పేజీలో...




ఆగస్టు 2వ వారంలో హుజురాబాద్ ఉప ఎన్నిక?

4వ పేజీలో...




ఫార్మాసిటీతో రియల్ ఎస్టేట్ జోరు... భూములకు పెరిగిన డిమాండ్

11వ పేజీలో...



## కష్టపడే తత్వం.. నిబద్ధత....

# కిషన్ రెడ్డి ప్రత్యేకత

3వ పేజీలో...



జూలై చివరి వారం రానున్న సినిమాలు... 14వ పేజీలో...




ఈ హీరోయిన్‌ల రూటే వేరు...! 13వ పేజీలో...

# SAMOOHA GOLDEN GATE

## PHARMA CITY, HYDERABAD

SAMOOHA
PROJECTS PVT LTD








## Our Projects

- SAMOOHA GREEN PHARMA ONE
- SAMOOHA PHARMA VALLEY
- SAMOOHA GOLDEN GATE
- SAMOOHA PHARMA VILLAGE
- SAMOOHA VAARI SONTHILLU
- SAMOOHA PHARMA AVENUE

**CONTACT**

# 7780698936 / 9652659730

www.samoohaprojects.com

# కష్టపడే తత్వం.. నిబద్ధత.... కిషన్ రెడ్డి ప్రత్యేకత


'పోవుట దొరుకుట కొరకే" 'భమిడిపాటి రామగోపాలం'కథల్లో ఇది చాలా ఫేమస్ వాక్యం. ఈ వాక్యం కేంద్ర కేబినెట్ మంత్రిగా ఇటీవలే పదోన్నతి పొందిన కిషన్ రెడ్డికి సరిగ్గా సరిపోతుంది. 2018 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేట్ నియోజకవర్గం నుంచి ఆయన ఎమ్మెల్యేగా నిలుచున్నారు. టీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌పై ఓటమి పాలయ్యారు. అయినా ఆయన ఎక్కడా నిరుత్సాహం చెందలేదు. ఓటమి చవి చూసిన మరుసటి రోజు నుంచే తన నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టారు. ప్రజలందరితో మమేకమైపోయారు. మళ్లీ ఎప్పటిలాగే పార్టీ పనుల్లో నిమగ్నమైపోయారు. ఆ తరువాత జరిగిన పార్లమెంట్ ఎన్నికలే కిషన్ రెడ్డి రాజకీయ భవితవ్యా న్ని అనూహ్యంగా మలుపు తిప్పాయి. తనకు రాజకీయ గురువుల్లో ఒకరైన బండారు దత్తాత్రేయ సిట్టింగ్ స్థాన మైన సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయాల్సిందిగా కిషన్ రెడ్డిని అధిష్ఠానం ఆదేశించింది. ముందు నుంచీ అధిష్ఠానం మాటకు కటిబద్ధుడై ఉండటం కిషన్ రెడ్డి నైజం కావడంతో ఆయన పోటీకి ఓకే చెప్పారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బంపర్ మెజారిటీతో గెలిచారు. గెలవడం గెలవడమే ప్రధాని మోదీ దృష్టి కిషన్ రెడ్డిపై పడింది. మొదటి నుంచీ కిషన్ రెడ్డికి



ప్రధాని మోదీతో సన్నిహిత సంబంధాలే ఉన్నాయి. పైగా తెలంగాణ నుంచి గెలిచిన నలుగురు ఎంపీల్లో కిషన్ రెడ్డి సీనియర్. దీంతో ఆయన్ను వెంటనే కేంద్రమంత్రివర్గంలోకి తీసేసుకున్నారు. తీసుకోవడమే కాదు.. అత్యంత కీలకమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బాధ్యతలు అప్పజెప్పారు. కిషన్ రెడ్డి బాస్ అమిత్‌షా. సహజంగానే కిషన్ రెడ్డిది కష్టపడే తత్వం. కేంద్ర హోంశాఖ గురించి ప్రతిరోజూ సీనియర్ అధికారుల వద్ద క్షుణ్ణంగా తెలుసుకునేవారు. జమ్మూ కశ్మీర్ వ్యవహారాలు, ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాలను పూర్తిగా చూసుకునేవారు. దీంతో కొద్ది కొద్దిగా తన శాఖపై పట్టుపెంచుకున్నారు. అత్యంత కీలకమైన ఆర్టికల్ 370 రద్దు సమయంలో కిషన్ రెడ్డి కీలకంగా వ్యవహరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ వ్యవహారాన్ని పూర్తిగా చూసుకున్నా, వెనుక నుంచి శాఖాపరమైన హోంవర్క్‌లో మాత్రం కిషన్ రెడ్డి పాత్ర ఉందని అధికారులు పేర్కొంటారు. అమిత్‌షా అప్పజెప్పిన ప్రతి పనినీ అత్యంత సమర్థవంతంగా పూర్తిచేశారు. జమ్మూ కశ్మీర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా సాగే ప్రక్రియలో కిషన్ రెడ్డి పాత్ర కీలకంగా మారింది. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'కరోనా కంట్రోల్ రూమ్'కు ఇన్‌ఛార్జీగా ఉంటూ పూర్తి బాధ్యతలు చూసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కరోనా సమయంలో పూర్తి సమన్వయం చేసి, అమిత్‌షా వద్ద శెభాష్ అనిపించుకున్నారు.

పార్టీ సిద్ధాంతంపై అచంచల విశ్వాసం... కష్టపడే తత్వం...

కిషన్ రెడ్డి ఇంటర్మీడియట్ నుంచే పార్టీ పనులు చూసేవారు. ప్రతి రోజూ కాలేజీ అవడం తోనే బీజేపీ ఆఫీసుకు వెళ్లి, పనులు చూసేవారు. పార్టీ రాష్ట్రశాఖ మాజీ అధ్యక్షుడు, సిక్కిం మాజీ గవర్నర్ వి. రామారావు అన్న ఒకే ఒక్క మాట కిషన్ రెడ్డి రాజకీయ భవితవ్యాన్ని పూర్తిగా తిప్పేసింది. "కిషన్ రెడ్డి... మీరు ఇక నుంచి పూర్తిగా కార్యాలయంలోనే ఉండిపోండి. కాలేజీ నుంచి నేరుగా కార్యాలయానికే వచ్చేయండి"అన్న రామారావు మాటలు... కిషన్ రెడ్డిని ఓ నేతగా తీర్చిదిద్దాయి. బీజేపీ కార్యాలయ బాధ్యతలు పూర్తిగా చూసుకునేవారు. కార్యాలయంలో కుర్చీలు వేయడం దగ్గరి నుంచి ప్రతి చిన్న చిన్న పనులూ కిషన్ రెడ్డే చూసుకునేవారంటే ఆయన సైద్ధాంతిక నిబద్ధత ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా పార్టీకి సంబంధించిన ప్రెస్ నోట్‌లు కూడా కిషన్ రెడ్డి రాసి, సైకిల్‌పై ఆయా పత్రికా కార్యాలయాలకు వెళ్లి ఇచ్చేవారు. అంటే... క్షేత్ర స్థాయి నుంచి, సామాన్య కార్యకర్తగా జీవితం ప్రారంభించి, కేంద్ర కేబినెట్ మంత్రిగా ఎదిగారు.సీనియర్లైన ఆలె నరేంద్ర, బండారు దత్తాత్రేయ, వి. రామారావు, వెంకయ్య నాయుడు లాంటి మార్గదర్శనంలోనే ఎదిగారు. సామాన్య కార్యకర్త నుంచి కేంద్ర మంత్రిగా ఎదగడమంటే మామూలు విషయం కాదు. ఎంతో శ్రమపడాలి. క్షేత్ర స్థాయిలో పట్టు నిలుపుకోవాలి. వ్యక్తిగత జీవితాన్ని త్యజించాలి కూడా. ఇవన్నీ కిషన్ రెడ్డి ఆచరించి చూపారు. అటు నియోజవకర్గంపై పట్టు నిలుపుకోవడంతో పాటు పార్టీలోనూ పట్టు సాధించారు. మొదటి నుంచీ ఏ పదవిలో ఉన్నా సామాన్య కార్యకర్తగా, అత్యంత సాధారణ జీవన శైలినే సాగిస్తుంటారు. అసలు గర్వమే ఉండదు. పార్టీ కార్యకర్తలతో కలిసి పోతుంటారు. ప్రత్యర్థులను సైతం గౌరవిస్తారు. వ్యక్తిగత దూషణల వైపు తొంగికూడా చూడరు. కేవలం పార్టీ, పార్టీ సిద్ధాంతం, తన నియోజకవర్గ ప్రజల చుట్టూనే కిషన్ రెడ్డి తిరుగుతుంటారు. వీటన్నింటితో పాటు అటల్ బిహారీ వాజ్‌పాయ్, మోదీ, అమిత్‌షా నాయకత్వంపై ఆయనకు అపారమైన, అచంచల మైన విశ్వాసం. వీటన్నింటినీ బేరీజు వేసుకున్న బీజేపీ అధిష్ఠానం కిషన్ రెడ్డికి భారీ ప్రమోషన్ కల్పించింది.



**ఓ వైపు చదువు.. మరోవైపు రాజకీయం**

1977 లో కిషన్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారు. 2002 నుంచి 2004 వరకూ బీజేపీ జాతీయ యువమోర్చా అధ్యక్షుడిగా సేవలందించారు. ఈ సమయంలోనే మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్‌కు దగ్గరయ్యారు. ఆ సమయంలో ప్రస్తుత ప్రధాని మోదీ బీజేపీ జాతీయ కార్యవర్గంలో బాధ్యతలు నిర్వర్తించేవారు. 1999 లో కార్వాన్ నుంచి బరిలోకి దిగి ఓటమి చవిచూశారు. ఆ తర్వాత 2004 లో హిమాయత్‌నగర్ అసెంబ్లీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత 2009, 2014 లో రెండు సార్లూ ఘన విజయం సాధించారు. ఉమ్మడి రాష్ట్రంలో బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడిగా పనిచేశారు. ఈ సమయంలో అటు ఆంధ్రప్రదేశ్ నాయకుల, ప్రజల అభిమానాన్ని కూడా చూరగొన్నారు. అసెంబ్లీ రెండుసార్లు శాసనసభా పక్ష నేతగా బాధ్యతలు చేపట్టారు. ఏ బాధ్యత చేపట్టినా, పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ఉండటం, నిగర్వీగా బాధ్యతలు నిర్వర్తించడం కిషన్ రెడ్డి ప్రత్యేకత. ప్రస్తుతం మోదీ కేబినెట్‌లో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

– శ్రీగోవింద



# ఎన్నికల 'కేబినెట్'... ఏక విధానంతో మోదీ కేబినెట్ కూర్పు



కేంద్రమంత్రివర్గాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల పునర్వ్యవస్థీకరించి అందరినీ ఆశ్చర్యంలోకి నెట్టారు. సీనియర్ మంత్రులను రాజీనామా చేయమనడం, విద్యావంతులకు, మేధావులకు పట్టంగట్టడంతోపాటు అన్నీ విధాలుగా సమతూకాన్ని పాటించి అవసరమైన చోట రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంటుకుని తన మంత్రివర్గాన్ని మోదీ పునర్ వ్యవస్థీకరించారు. పునర్వ్యవస్థీకరణ సమయంలో మొదట కొందరి పేర్లు బయటికొచ్చాయి. వారందర్నీ మోదీ తన కేబినెట్‌లోకి తీసుకోనున్నారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత 7గురు కేబినెట్ నుంచి నిష్క్రమించనున్నారని వార్తలొచ్చాయి. కానీ ఇవన్నీ తప్పయ్యాయి. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ, ప్రధాని మోదీ కేంద్ర కేబినెట్‌ను విస్తరించారు. విస్తరించారు అనే పదం చిన్నదేమో. భారీ ప్రక్షాళన చేపట్టారన్నది సమంజసం. ఏకంగా 43 మంది మంత్రులు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణాలు చేశారు. వీరిలో 15 మంది కేబినెట్ మంత్రులు. 28 మంది సహాయ మంత్రులు. వీరందరితో కలిపి మంత్రుల సంఖ్య 78. ఇందులో 31 మంది కేబినెట్ హెూదా ఉన్న మంత్రులు. అయితే ఏకంగా 12 మంది మంత్రులు తమ పదవులకు రాజీనామాలు చేశారు. ఇది అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. మరో సంచలన విషయం ఏమంటే... అత్యంత సీనియర్లైన హర్షవర్ధన్, హరిశంకర్ ప్రసాద్, జవదేకర్ లాంటి సీనియర్లు కూడా రాజీనామా చేయడం అందర్నీ నివ్వెర పరిచింది.

**లెక్క లెక్కా కలుపుతూ... కేంద్ర మంత్రివర్గ కూర్పు**

దేశంలో సెకండ్ వేవ్ నానా బీభత్సమే చేసింది. అటు ప్రజల ప్రాణాలను బలిగొనడంతో పాటు రాజకీయాల మీదా పెను ప్రభావమే చూపింది. సెకండ్ వేవ్‌ను తట్టుకోవడంలో ప్రధాని మోదీ విఫలమయ్యారని ప్రతిపక్షాలు, ఓ సెక్షన్ ఆఫ్ మీడియా కూడా కోడై కూసింది. పైగా ఎన్నికలు తరముతున్నాయి. ముఖ్యంగా యూపీ ఎన్నికలు. యూపీ ఓ మినీ ఇండియా. వివిధ రాష్ట్రాల ఎన్నికలు, చురుకుదనం, అనుభవం, నైపుణ్యం, వయస్సు, రాజకీయ ప్రయోజనాలు, విధేయత ఇవన్నీ కలగలిపి, ఒక్కో ఒక్కో పాచికను రాజకీయ యవనికపై వేశారు. దీంతో నిపుణులు, రాజకీయ అనుభవం కలగలిపి కేబినెట్ కూర్పును మోదీ చేశారు. యూపీ నుంచి 9 మంది, గుజరాత్ నుంచి 5 గురు, మహారాష్ట్ర, బెంగాల్, కర్నాటక నుంచి చెరో నలుగురికి కేబినెట్‌లో చోటు దక్కింది. రాబోయే పంజాబ్ ఎన్నికలను కూడా లెక్కలోకి తీసుకున్నారు మోదీ. విమానయాన మంత్రిగా సహాయ హెూదాలో పనిచేస్తున్న హర్దీప్ పూరీని మోదీ కేబినెట్‌లోకి తీసుకున్నారు. అత్యంత ప్రాధాన్యమైన పెట్రోలియం మంత్రిత్వ శాఖను కేటాయించారు. రాబోయే రాజకీయ అవసరాలను ద ృష్టిలో పెట్టుకుని తెలంగాణకు ఓ కెబినెట్ బెర్త్‌ను కేటాయించారు. కేంద్ర హెూంశాఖా సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కిషన్ రెడ్డిని కేబినెట్‌లోకి తీసుకున్నారు. సాంస్క ృతిక, పర్యాటక శాఖను కేటాయించారు. దీంతో రాబోయే రోజుల్లో తెలంగాణపై పట్టు సాధించాలని బీజేపీ అధిషా'నం ప్లాన్‌గా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక బెంగాల్ విషయంలోనూ మోదీ శ్రద్ధ వహించారు. ఏకంగా నలుగురిని కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకున్నారు. అత్యంత పిన్న వయ–స్కుడైన నిశిత్ ప్రామాణిక్ (35) ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకున్నారు. దీని ద్వారా రాబోయే సార్వత్రిక ఎన్నికలను ద ృష్టిలో పెట్టుకొని, బెంగాల్‌పై మోదీ కన్నేశారు.

**'నిపుణుల' కేబినెట్**

ఈసారి కేవలం రాజకీయాలకు పరిమితమైన నేతలను మాత్రమే కేంద్ర మంత్రివర్గంలోకి మోదీ తీసుకోలేదు. ఆయా రంగాల్లో నిపుణులు, విద్యా వంతులను కూడా మంత్రివర్గంలోకి తీసుకున్నారు. 13 మంది లాయర్లు,ఆరుగురు డాక్టర్లు,ఐదుగురు ఇంజనీర్లు,ఏడుగురు సివిల్ సర్వీస్ ఉద్యోగులున్నారు. అయితే పాత కేబినెట్‌లో అందరీ కళ్లూ పీయూశ్ గోయల్, నితిన్ గడ్కరీపైనే పడేవి. అటు రాజకీయంగా, విషయ అవగాహన, విద్య విషయంలోనూ వీరిద్దరూ అపారమైన అనుభవం గడించారు. ఇప్పుడు అశ్వనీ వైష్ణవ్‌ను మోదీ మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఈయనకు ఐటీ శాఖతో పాటు రైల్వే కూడా ఇచ్చారు. ఈయన స్వతహాగా ఆంత్రప్రెన్యూర్. బాగా చదివిన వారు. విద్యావంతుడు. ఇలాంటి వారందర్నీ మంత్రివర్గంలోకి తీసుకొని, ఆయా శాఖల పనితీరును మెరుగుపరచాలని మోదీ యోచించారు. అలాగే ఆయా శాఖల్లో ఉపాధి అవకాశాలను స ృష్టించి, ప్రజల్లో ఉన్న అసంత ృప్తిని తీసేయాలని మోదీ ప్లాన్ వేశారు.

**'ఆప్‌కీ బార్ ఓబీసీ సర్కార్'**

'ఆప్ కీ బార్ మోదీ సర్కార్' అనేది విపరీతంగా ప్రజాదరణ పొందిన నినాదం. బీజేపీ ఈ నినాదాన్ని ఇచ్చిన తర్వాత అటు అమెరికాలో ట్రంప్ కూడా ఈ నినాదాన్ని వాడుకున్నారు. ఈసారి ఈ నినాదం పక్కన పెట్టి, మరో కొత్త నినాదాన్ని బీజేపీ ఎంచుకునే ఛాన్స్ ఉంది. 'ఆప్ కీ బార్ ఓబీసీ సర్కార్' అన్న కొత్త నినాదంతో ఎన్నికలకు వెళ్లే ఛాన్స్ ఉంది. ఈ దిశగానే మోదీ తన కేబినెట్ కూర్పు చేశారు. కేబినెట్ విస్తరణలో పనితీరు, విధేయత, వయస్సు ఎంత ప్రభావం చూపినా, సామాజిక సమీకరణాలు కూడా అంతే శాతం ప్రభావం చూపాయి. ఎక్కువగా వెనుకబడిన తరగతులు, ఎస్సీలపైనే ఎక్కువగా దృష్టి సారించారు మోదీ. మోదీ కేబినెట్‌లో ఎస్సీలు 12 మంది. ఓబీసీలు 27 మంది, ఎస్టీలు 8 మంది ఉన్నారు. మైనారిటీల్లోనూ ఓ ముస్లిం, సిక్కు, క్రైస్తవుడు, ఇద్దరు బౌద్ధులు కూడా ఉన్నారు. కేవలం అగ్రవర్ణపార్టీ బీజేపీ అన్న ముద్రను చెరిపేసేడానికి మోదీ,షా ద్వయం 'సోషల్ ఇంజినీరింగ్' ను పక్కాగా అమలు చేశారు. యాదవ్, కుర్మి, దర్జీ, జాట్, గుజ్జర్, ఖండాయత్ బైరాగి, ఠాకూర్, కోలి, వక్కళిగ, తులుగౌడ, మల్లా, బ్రాహ్మణ, బనియా, క్షత్రియ, కాయస్త, లింగాయత్ ఇలా... అందరికీ చోటు కల్పించారు. ఇలా అదుతేమైన సోషల్ ఇంజినీరింగ్‌తో పకడ్బందీగా మోదీ కేబినెట్ కూర్పు చేశారు.



# తమిళనాడు గవర్నర్‌గా రవిశంకర్, మిజోరం గవర్నర్‌గా హరిబాబు



వివిధ రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను కేంద్ర ప్రభుత్వం నియమించింది. తమిళనాడుతోపాటు మిగతా 8 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించింది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారికి ప్రాధాన్యం ఇచ్చింది. ఈ ఎనిమిది మందిలో నలుగురు కొత్త వారు కాగా, మిగిలిన నలుగురు బదిలీ అయ్యారు. గవర్నర్ బండారు దత్తాత్రేయకు స్థాన చలనం కలుగగా, ఏపీ బీజేపీ నేత కంభంపాటి హరిబాబును గవర్నర్ పదవి వరించింది. గవర్నర్ మిజోరాం గవర్నర్‌గా ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబును నియమించింది. హరియాణా గవర్నర్‌గా బండారు దత్తాత్రేయ, కర్ణాటక గవర్నర్‌గా థావర్‌చంద్ గెహ్లాత్, మధ్యప్రదేశ్ గవర్నర్‌గా మంగూభాయి ఛగన్‌భాయ్ పటేల్, హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా రాజేంద్ర విశ్వనాథ్, గోవా గవర్నర్ గా పాస్ శ్రీధరం పిళ్ళై, త్రిపురకు సత్యదేవ్ నారాయణ్ ఆర్య, జార్ఖండ్ కు రమేష్ బైస్ ను గవర్నర్లుగా కేంద్రం నియమించింది. కాగా, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా కొనసాగుతున్న బండారు దత్తాత్రేయను హర్యానాకు బదిలీ అయ్యారు. మిజోరం గవర్నర్‌గా కొనసాగుతున్న పీఎస్ శ్రీధరన్ పిళ్లై గోవా గవర్నర్‌గా, హర్యానా గవర్నర్‌గా కొనసాగుతున్న సత్యదేవ్ నారాయణ్ త్రిపుర గవర్నర్‌గా, త్రిపుర గవర్నర్‌గా కొనసాగుతున్న రమేశ్ బైస్ జార్ఖండ్ గవర్నర్‌గా నియమిస్తున్నట్లు కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో తెలియజేసింది.



# ఆగస్టు 2వ వారంలో హుజురాబాద్ ఉప ఎన్నిక?

తెలంగాణలో మరో ఉపఎన్నికకు రంగం సిద్ధమవుతోంది. మాజీ మంత్రి ఈటల రాజేందర్ రాజీనామాతో ఖాళీ అయిన హుజురాబాద్ ఉప ఎన్నికకు త్వరలో నోటిఫికేషన్ రానుంది. హుజూరాబాద్ ఉప ఎన్నిక ఆగస్టు రెండో వారంలో జరగనున్నట్లు తెలుస్తోంది. హుజూరాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, పంజాబ్, రాజస్థాన్, అసోం, మణిపూర్, మధ్యప్రదేశ్, కర్నాటక, తమిళనాడు తదితర రాష్ట్రాలలో ఖాళీగా ఉన్న అసెంబ్లీ స్థానాలను భర్తీ చేయడానికి ఉప ఎన్నికలకు షెడ్యూలు ప్రకటించనున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా సుమారు 50 అసెంబ్లీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. మరోవైపు దేశంలో కరోనా కేసులు తగ్గు ముఖం పట్టడంతో ఎన్నికలు నిర్వహణకు అనుకూలంగా ఉంటుందని ఈసీ భావిస్తోంది. గత కొన్ని రోజులుగా తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య తగ్గుతూ వస్తున్నాయి. దీంతో ప్రస్తుతం కరోనా తీవ్రత ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు మినహా తక్కువ కేసులు నమోదవుతున్న రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు నిర్వహించడానికి ఈసీ సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే ఈటల రాజీనామా అనంతరం అన్ని పార్టీలు హుజూరాబాద్‌పై దృష్టి పెట్టాయి. ఇప్పటికే బీజేపీ అభ్యర్థి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ హుజూరాబాద్ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అధికార టీఆర్ఎస్ మాత్రం ఇంకా తమ పార్టీ అభ్యర్థిని ప్రకటించలేదు. కాంగ్రెస్ పార్టీ కూడా ఇంకా అభ్యర్థిని ఎంపిక చేయలేదు. కాని ఈ రెండు పార్టీల టిక్కెట్ విషయంలో కొందరి పేర్లు ప్రచారంలో ఉన్నాయి. అధికారికంగా ప్రకటించేంతవరకు వేచి చూడాల్సిందే.

## హైదరాబాద్ నుంచి అంతర్జాతీయ విమానాలకు పెరిగిన డిమాండ్



కరోనా కేసులు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో భారత్ నుంచి పలు దేశాలకు విమాన సర్వీసులు మళ్లీ పెరుగు తున్నాయి. ఇప్పటికే హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి 11 అంతర్జాతీయ విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అబుదాబీ, బహ్రెయిన్, దమ్మాం, దోహా, దుబాయ్, కువైట్, మాల్దీవులు, షార్జా, సింగపూర్, లండన్‌కు శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా విమాన సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి.

# తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా అన్నామలై



బీజేపీ తమిళనాడు శాఖ అధ్యక్షుడిగా అన్నామలైని నియమిస్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర్వులు జారీ చేశారు. కరూరు జిల్లా వ్యవసాయ కుటుంబానికి చెందిన అన్నామలై ఇంజినీరింగ్, ఎంబీఏ పట్టభద్రుడు. కర్ణాటక ఐపీఎస్‌కు చెందిన ఆయన 2018-19 వరకు పోలీసు అధికారిగా పలు హోదాల్లో పనిచేశారు. అనంతరం బీజేపీ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడిగా నియమితులై గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో అరవకురుచ్చి నుంచి పోటీచేసి డీఎంకే అభ్యర్థి ఇళంగో చేతిలో 24 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇప్పటి వరకు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన ఎల్.మురుగన్ కేంద్ర మంత్రి పదవి చేపట్టడంతో ఆయన స్థానంలో అన్నామలైని నియమించారు. అన్నామలైకి బీజేపీ తమిళనాడు శాఖ జాతీయ కో-ఇన్‌చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన హయాంలో పార్టీ మరింత బలోపేతమై తమిళనాడులో అధికారం చేపట్టగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మనస్సును మైమరపించేగానం బాలమురళీ సొంతం



కర్ణాటక సంగీత చరిత్రలో మంగళంపల్లి బాలమురళీకృష్ణకు ప్రత్యేక స్థానం ఉందని, ఆయన గానం మనస్సును మైమరపింపచేస్తుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. సిరిపురం వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్స్ ఎరీనాలో డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ జయంతి సందర్భంగా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక సంగీతంలోనే కాదు.. భారతీయ శాస్త్రీయ సంగీతంలోనే అంతటి విలక్షణ కళాకారుడు లేరని పేర్కొన్నారు. కీర్తిధన సంపాదనలో ఆరోహణే తప్ప అవరోహణ ఎరుగని గొప్ప కళాకారుడన్నారు. ఆ గొప్ప కళామేధావి తెలుగువారు కావడం గర్వకారణమని ఆయన చెప్పారు. రాబోయే తరాలకు బాలమురళీకృష్ణ గొప్పతనాన్ని తెలియజేయాలన్నారు.

మహా సిటీ

RNI APTEL/2010/34498

Vоume:11 July : 2021 Issue: 2

Editor, Printer, Publisher

**Subba Rayudu**

mahacityeditor@gmail.com

Production

**Gokul Grapixs**

gokulgrapixs@gmail.com

**MAHA CITY**

D.No.22. Flat 101,

Madhuranagar, Ameerpet

Hyderabad-38

Printer

**Karshak Art Printers**

Vidya Nagar, Hyderabad-44

# టీటీడీకి వంట దినుసులు విరాళమిచ్చిన జూపల్లి రామేశ్వరరావు

తిరుమల శ్రీవారికి గో వ్యవసాయ ఆధారిత వంట దినుసులతో సంపూర్ణ నైవేద్యం సమర్పించేందుకు వీలుగా రూ.కోటి విలువైన వంట దినుసులు విరాళంగా అందాయి. టీటీడీ బోర్డు మాజీ సభ్యులు, మై హోమ్ గ్రూపు అధినేత జూపల్లి రామేశ్వరరావు ఈ మేరకు హైదరాబాద్‌లోని త్రిదండి చిన్నజీయర్ స్వామి ఆశ్రమం నుంచి ఈ వంట దినుసులను పంపారు. టీటీడీ బోర్డు మాజీ సభ్యులు శివకుమార్ ఈ వస్తువులను తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట ఆలయాధికారులకు అందజేశారు. వీటిలో 6,200 కిలోల బియ్యం..1,500 కిలోల దేశీ ఆవు నెయ్యి, 600 కిలోల బెల్లం, 17 కిలోల బాదం, 315 కిలోల జీడిపప్పు, 21 కిలోల కిస్‌మిస్, 85 కిలోల ఆవాలు, 18 కిలోల మెంతులు, 20 కిలోల పసుపు, 25 కిలోల ఇంగువ, 380 కిలోల పెసరపప్పు, 200 కిలోల శనగ పప్పు, 265 కిలోల మినుములు, 350 కిలోల చింతపండు, 50 కిలోల రాక్ సాల్ట్, 375 కిలోల నువ్వుల నూనె, 7 కిలోల నువ్వులు, 10 కిలోల శొంఠి ఉన్నాయి.



# ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన

ఆంధ్రప్రదేశ్‌లో పలు ఎత్తిపోతల పథకాలు జోరందుకుంటున్నాయి. ఇందులో భాగంగా గాలేరు–నగరి సుజల స్రవంతి, ఏవీఆర్ హంద్రీ–నీవా సుజల స్రవంతి ప్రాజెక్టులను అనుసంధానిస్తూ వైఎస్సార్, చిత్తూరు జిల్లాల్లో నిర్మించే ఎత్తిపోతల పథకాల పనులకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇటీవల శంకుస్థాపన చేసి ప్రత్యేక హోమం, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీటి పారుదల రంగానికి సీఎం వైఎస్ జగన్ ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. రూ.4,373 కోట్ల అంచనా వ్యయంతో మూడేళ్లలో ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయించనున్నట్టు చెప్పారు. గండికోట రిజర్వాయర్ నుంచి తంబళ్లపల్లె నియోజకవర్గంలోని హంద్రీ–నీవా పుంగనూరు ఉప కాలువ ద్వారా తంబళ్లపల్లె, మదనపల్లె, పుంగనూరు, పలమనేరు, కుప్పం వరకు కృష్ణా జలాలను తరలిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యేలు ద్వారకనాథరెడ్డి, నవాజ్‌బాషా, వెంకటేగౌడ పాల్గొన్నారు



# ప్రతి మహిళకు 'దిశ' అత్యావశ్యకం : సీఎం జగన్






'దిశ'యాప్‌పై ప్రతి మహిళకూ అవగాహన కల్పించాలని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారులను కోరారు. ఈ యాప్‌కు మహిళా పోలీసులు, వాలెంటీర్లే అంబాసిడర్లు అని వివరించారు. ఇంటింటికీ వెళ్లి, యాప్‌పై అవగాహన కల్పించాలని, ప్రతి మహిళతో దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలని సీఎం జగన్ ఆదేశించారు. ప్రతి మహిళకూ దిశ యాప్ అవసరమని వివరించారు. యువతులు, మహిళల భద్రతను దృష్టిలో పెట్టుకునే ఈ యాప్‌ను రూపొందించామని, ప్రకాశం బ్యారేజీ వద్ద జరిగిన ఘటన ఎంతో కలవరానికి గురి చేసిందని పేర్కొన్నారు. ఈ యాప్ దేశవ్యాప్తంగా నాలుగు అవార్డులను పొందిందని, ఇప్పటికే 17 లక్షలకు పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కనీసంలో కనీసం ఓ కోటి మంది దగ్గర ఈ యాప్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. మహిళలకు ప్రయాణాల్లోగాని, ఇతరత్రా సమయాల్లో ఏదైనా ఇబ్బందులు వస్తే, యాప్‌లోని ఎస్‌వోఎస్ బటన్ నొక్కితే పోలీసులు అతి తొందరగా చేరుకుంటారని భరోసా కల్పించారు. దీనికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం మొత్తాన్ని అధికార యంత్రాంగం రూపొందించిందని, ఎలాంటి భయమూ అవసరం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే 18 దిశ పోలీస్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేశామని, దిశ కిందికి వచ్చే కేసుల నిమిత్తమై పబ్లిక్ ప్రాసిక్యూటర్లను కూడా నియమించామని గుర్తు చేశారు. అతి త్వరలోనే కోర్టులను కూడా ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

**దిశ డౌన్‌లోడ్లలో చంద్రగిరి ఫస్ట్**

అక్కచెల్లెమ్మల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దిశ యాప్ డౌన్‌లోడ్లలో చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం రికార్డు సృష్టించింది. ఆ నియోజకవర్గంలో 1.6 లక్షల కుటుంబాలు ఉండగా దిశయాప్ ప్రారంభమైన తరువాత 1,77,363 మంది మహిళలు దిశ యాప్‌ను తమ స్మార్ట్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకున్నారు. తద్వారా దిశ యాప్ డౌన్‌లోడ్లలో రాష్ట్రంలోనే చంద్రగిరి నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలిచింది. దేశానికే ఆదర్శంగా నిలిచేలా 'దిశ' యాప్ అమలుకు సీఎం వైఎస్ జగన్ శ్రీకారం చుడితే.. చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మహిళలంతా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేలా ప్రత్యేకంగా పర్యవేక్షించారు.

## ఏపీలో నైపుణ్యశిక్షణకు ముందుకు వచ్చిన సంస్థలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నైపుణ్య శిక్షణలో భాగస్వామ్యం కావడానికి దేశీయ కార్పొరేట్ సంస్థలతో పాటు అంతర్జాతీయ సంస్థలు ముందుకొస్తున్నాయి. విద్యార్థులకు ఈ శిక్షణ ఇచ్చేందుకు ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ)తో ఒప్పందాలు చేసుకుంటున్నాయి. ఐబీఎం, ఒరాకిల్, టెక్ మహీంద్రా, ఎల్అండ్‌టీ, అపోలో, బయోకాన్, హెచ్‌సీఎల్ వంటి 24 కార్పొరేట్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఇంకా మరికొన్ని సంస్థలు కూడా వచ్చే అవకాశం కనిపిస్తోంది.

## నవరత్నాల హామీ...ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల హామీలోని పేదలందరికీ ఇళ్లు పథకం అమలుకు అధికారులు అన్నీ చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా వైఎస్సార్ జగనన్న కాలనీల్లో తొలి దశలో చేపట్టిన ఇళ్ల నిర్మాణంపై గృహనిర్మాణ శాఖ ఉన్నతాధికారులు ఈనెల 1, 3, 4 తేదీల్లో 'మెగా ఇళ్ల శంకుస్థాపన' కార్యక్రమాన్ని చేపట్టి.. రికార్డు స్థాయిలో గృహాల నిర్మాణానికి భూమిపూజలు చేయించారు. ఈ కార్యక్రమాన్ని గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, గృహనిర్మాణ సంస్థ ఎండీ నారాయణభరత్ గుప్తా పర్యవేక్షించారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంట్, స్టీల్ వంటి వాటిని లేఅవుట్లకు చేర్చాలని అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణాన్ని పర్యవేక్షించేందుకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయగోదావరి జిల్లాలకు ఎన్.కమలాకరబాబు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు ఎం.శివప్రసాద్, కర్నూలు, వైఎస్సార్, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సీఈ శ్రీరాములును ప్రత్యేక అధికారులుగా నియమించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిర్దేశించిన మేరకు 2022 జూన్ నాటికి తొలి దశ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని అజయ్‌జైన్ అధికారులను ఆదేశించారు.



# న్యూజెర్సీలో ఎస్‌పిబి మ్యూజిక్ ఇంటర్నేషనల్ ప్రారంభం



ప్రముఖ గాయకుడు దివంగత ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం స్మారకర్థం ఎస్పీబీ మ్యూజిక్ ఇంటర్నేషనల్ అనే స్వఛ్ఛంద సంస్థ జూన్ 27న ఏర్పాటైంది. ఈ సంస్థతో పలు గాయనీ గాయకుల్లోని ప్రతిభను వెలికి తీయడానికి ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమంలో ఆన్ లైన్ ద్వారా అనేకమంది పాల్గొన్నారు. కాగా ఈ సంస్థకు శ్రీనివాస్ గూడూరు ఛైర్మన్ గా, అధ్యక్షుడిగా భాస్కర్ గంటి, వైస్ ఛైర్ పర్సన్ గా రాజేశ్వరి బుర్రా, కార్యదర్శిగా లక్ష్మి మోపర్తి, కన్వీనర్ గా ప్రవీణ్ గూడూరు, సలహా సంఘం సభ్యుడిగా దాము గేదెల వ్యవహరించ నున్నారు. సంస్థ భవిష్యత్తు గాయనీ గాయకులకు పోటీలను నిర్వహించి ఎస్పీబీ పేరుతో అవార్డు ప్రధానం చేయనున్నట్లు నిర్వహకులు పేర్కొన్నారు. సంస్థ ఏర్పాటుపై ఎస్పీ శైలజ సంతోషం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో నెలకొల్పిన ఈ సంస్థ అత్యున్నత స్థాయికి చేరుకుంటుందని, అందుకు తన సహాయ సహకారాలు అందిస్తానని సంస్థ ముఖ్య సలహాదారు, ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నటుడు తనికెళ్ళ భరణి , వద్దేపల్లి కృష్ణ న్యూజెర్సీ కమిషనర్ ఆఫ్ యుటిలిటీస్ ఉపేంద్ర చివుకుల, లీడ్ ఇండియా యూఏస్ఏ ఛైర్మన్ హరి ఇప్పనపల్లి, తానా అధ్యక్షుడు జయ తాళ్లూరి, ఓం స్టూడియో అధినేత అశోక్ బుద్ధి, రామాచారి, మాధవపెద్ది సురేష్, తదితరులు పాల్గొన్నారు. టాలీవుడ్ చెందిన ప్రముఖ గాయకులు మనో, సుమన్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# తానా సాహిత్య సమావేశంలో ఉపకులపతులు

తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం జూన్ 27న జరిగిన వర్చువల్ సమావేశంలో “ఉభయ తెలుగు రాష్ట్రేతర విశ్వవిద్యాలయాలలో తెలుగు భాష, సాహిత్య, పరిశోధనా విజ్ఞాన సదస్సు విజయవంతంగా జరిగింది. ఇందులో పలువురు విశ్వవిద్యాలయాల కులపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తానా అధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి తెలుగు భాష, సాహిత్య పరిరక్షణ, పర్యాప్తి కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర సంస్థలతో, విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేయడానికి తానా ఎల్లప్పుడూ ముందువరుసలో ఉ ంటుందని పేర్కొన్నారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర, మైసూరు విశ్వవిద్యాలయం, మైసూరు పూర్వ తెలుగు శాఖాసంచాలకులు ఆచార్య డా. ఆర్.వి.ఎస్. సుందరం, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, నెల్లూరు యోజన నిర్దేశకులు ఆచార్య డా. దిగుమర్తి మునిరత్నం నాయుడు, మద్రాస్ విశ్వవిద్యాలయం, చెన్నై తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య డా. విస్తాలి శంకర్ రావు, ఆలిఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం, ఆలిఘర్ తెలుగు శాఖా ధ్యక్షులు సహాయ ఆచార్యులు డా. పటాన్ ఖాసిం ఖాన్, మధురై కామరాజ్ విశ్వవిద్యాలయం, మధురై తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య డా. జొన్నలగడ్డ వెంకట రమణ, బెంగళూరు విశ్వవిద్యాలయం, బెంగళూరు తెలుగు శాఖాధ్యక్షురాలు ఆచార్య డా. కొలకలూరి ఆశాజ్యోతి, ఢిల్లీ విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య డా. గంప వెంకట రామయ్య కర్ణాటక రాజ్య సార్వత్రిక విశ్వవిద్యాలయం, మైసూరు తెలుగు శాఖాధిపతి ఆచార్య డా. మొగరాల రామనాథం నాయుడు బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, వారణాశి తెలుగు శాఖాచార్యులు ఆచార్య డా. భమిడిపాటి విశ్వనాథ్ తదితరులు ఇందులో ప్రసంగించారు. హాస్యావధాని, ప్రముఖ పాత్రికేయులు హాస్య బ్రహ్మ డా. టి. శంకర నారాయణ తన హాస్య ప్రసంగం చేశారు.







# సింగపూర్ తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

తెలంగాణ కల్చరల్ సొసైటీ, సింగపూర్(టీసీఎస్ఎస్) ఆధ్వర్యంలో జూన్ 27 న ఇక్కడి హెల్త్ అండ్ సైన్సు అథారిటీ (హెచ్ఎస్ఏ) సమక్షంలో, 11 ఔట్ రమ్ రోడ్ లో ఏర్పాటు చేసిన టీసీఎస్ఎస్ రక్త దాన శిబిరం-2021 విజయవంతం అయ్యింది. వరుసగా గత పన్నెండు సంవత్సరాల నుంచి ఈ రక్తదాన శిబిరాన్ని టీసీఎస్ఎస్ నిర్వహిస్తుంది. సొసైటీ పిలుపు మేరకు ఎంతో మంది దాతలు స్వఛ్ఛందంగా ముందుకు వచ్చి ఈ శిబిరం లో పాల్గొని రక్త దానం చేశారు. ఈ రక్తదాన సేవ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేసిన వారందరికి సొసైటీ తరపున సొసైటీ అధ్యక్షులు నీలం మహేందర్, ప్రధాన కార్యదర్శి బసిక ప్రశాంత్ రెడ్డి, సంస్థాగత కార్యదర్శి గడప రమేశ్, ఉపాధ్యక్షులు భాస్కర్ గుప్త నల్లా మరియు ఇతర సభ్యులు, శశిధర్ రెడ్డి, ధన్యవాదాలు తెలియచేశారు.

# సాయి దత్త పీఠం ఆధ్వర్యంలో యోగా దినోత్సవం













**న్యూజెర్సీ**లోని సాయి దత్త పీఠం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శ్రీ శివ, విష్ణు ఆలయ ప్రాంగణంలో ఇటీవల నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాను భారతీయ సంస్కృతిలో ఒక భాగమైనా.. అది ప్రపంచానికి ఎంత మేలు చేస్తుందనేది ఈ సందర్భంగా ప్రముఖ యోగా శిక్షకురాలు డా.విజయ నిమ్మ వివరించారు.. యోగాసనాలు వేయించి అవి ఆరోగ్యానికి ఎంత ఉపకరిస్తాయనేది తెలిపారు.. ఆ తర్వాత తాను విధులు నిర్వహించే నైబర్ హుడ్ హెల్త్ సర్వీసెస్ కార్పొరేషన్ లో డా. విజయ నిమ్మ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరిగేలా చేశారు.. నైబర్ హుడ్ హెల్త్ సర్వీసెస్ కార్పొరేషన్ సీఈఓ డాక్టర్ కెర్రీ పొవెల్.. విజయ నిమ్మ విజ్ఞప్తిని పరిశీలించి సంస్థలో యోగా దినోత్సవాన్ని జరిపేందుకు సంతోషంగా ఒప్పుకున్నారు. సీఓఓ మిస్టర్ జాన్ బోన్, సైట్ అడ్మినిస్ట్రేటర్ హాజీరబేజ్ ఖాన్ నాయకత్వంలో ఈ యోగా దినోత్సవం జరిగింది. కార్పొరేషన్ సీఎంఓ డాక్టర్ పెన్నింగ్టన్ కూడా ఇందుకు తన వంతు పూర్తి సహకారం అందించారు. దీంతో డా.విజయ, ఈ కార్పొరేషన్ ఉద్యోగులకు యోగాపై అవగాహన పెంచారు. యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. వారి చేత యోగాసనాలు వేయించారు. ఆ ఆసనాల వల్ల కలిగే లాభాలను స్పష్టంగా తెలిపారు. సాయి దత్త పీఠం గురుకులంలో యోగా శిక్షకురాలు అంతర్జాతీయ యోగా దినోత్సవం సాయి దత్త పీఠంలో జరపడంతో పాటు నైబర్ హుడ్ హెల్త్ సర్వీసెస్ కార్పొరేషన్‌లో కూడా యోగా దినోత్సవాన్ని చేయడం పట్ల సాయి దత్త పీఠం నిర్వాహకులు రఘుశర్మ శంకరమంచి హర్షం వ్యక్తం చేశారు. యోగా దినోత్సవం నాడు అందరికి యోగాపై అవగాహన కల్పించినందుకు డా.విజయ నిమ్మను ప్రత్యేకంగా అభినందించారు. ఆమెకు ఆ సాయి నాధ, శ్రీ మాతా కృపచ సదా ఉండాలని ఆశీర్వదించారు.

# టాంటెక్స్ వనభోజన కార్యక్రమం సక్సెస్



తెలంగాణ పీపుల్స్ అసోసియేషన్ ఆఫ్ డల్లాస్ (టీపీఏడీ) ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమాన్ని ఇటీవల సభ్యుల మధ్య ఘనంగా జరిపారు. అసోసియేషన్ అధ్వర్యంలో గడిచిన మూడు నెలల్లో వరుసగా మూడు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించిన తరువాత టీపీఏడీ వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ వనభోజన కార్యక్రమం ద్వారా డల్లాస్‌లోని తెలుగు వారందరినీ ఒక వేదికపైకి తీసుకురావడం సంతోషంగా ఉందని నిర్వహకులు తెలిపారు. ఈ వనభోజన కార్యక్రమం డాల్లస్‌లోని హార్స్ రాంచీ, బిగ్ బ్యారెల్ రాంచీ, అరుబ్రే రాంచీ ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీఏడీ అధ్యక్షుడు రవికాంత్ మామిడి, ఉపాధ్యక్షులు రూప కన్నయ్యగారి, శ్రీధర్ వేముల, మాధవి సుంకి రెడ్డి, ఇంద్రాణి పంచెరుపుల, మంజుల తోడుపునూరి, లక్ష్మి పోరెడ్డి, అనురాధ మేకల, ఫణీవీర్ కోటి, సీనియర్ టీపీఏడీ టీం మెంబర్ రఘువీర్ బండారు, కో ఆర్డినేటర్ గోలి బుచ్చిరెడ్డి తదితర తెలుగు వారు పాల్గొన్నారు.

# సినారెకు ఘన నివాళులు



మహాకవి జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డికి పలువురు ప్రముఖులు, ఎన్నారైలు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కవిత్వం అజరామరమైనదని ఈ సందర్భంగా వక్తలు శ్లాఘించారు. డా సినారె 4వ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్తు, వంశీ – డా సినారె విజ్ఞాన పీఠం, కేతవరపు పౌండేషన్, సంతోషం ఫిలిం న్యూస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాల సదస్సులో సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ.. డా సినారె పండితులలో పండితుడు, కవులకే కవి, పరిశోధకులకే పరిశోధకుడు అన్నారు.. సినారె శబ్ద పుష్టి, శబ్ద సిద్ధి అనితర సాధ్యమని తెలిపారు. తెలుగు సాహిత్యాన్ని బోధించడంలో ఆయన ఆదర్శప్రాయులని అన్నారు. సారస్వత పరిషత్తు అధ్యక్షునిగా పరిషత్తును పునరుజ్జీవింప చేశారు. డల్లాస్‌లో ఉన్న ప్రముఖ హృద్రోగ నిపుణుడు డాక్టర్ శ్రీనివాస రెడ్డి ఆళ్ళ, అమెరికన్ తెలుగు అసోసియేషన్ సాహిత్య విభాగం అధ్యక్షురాలు సింగిరెడ్డి శారద కూడా తమ ప్రసంగాలలో డా సినారె సాహిత్య, సాంస్కృతిక విశిష్టతను ప్రస్తావించారు.

# భవన నిర్మాణ నియమావళి మార్పు...పోడియం పార్కింగ్ ఏర్పాటుకు అనుమతి

హైదరాబాద్ లో పోడియం పార్కింగ్‌కు కూడా అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర భవన నిర్మాణ నియమావళి (జీవో నం.168)కు ఈ మేరకు సవరణలు చేస్తూ రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. భవనం గ్రౌండ్ ఫ్లోర్, ఆపై కొన్ని ఫ్లోర్లను పార్కింగ్ అవసరాలకు తగ్గట్లు నిర్మించుకుని, ఆ తర్వాతి ఫ్లోర్లను నివాస/కమర్షియల్ అవసరాల కోసం నిర్మించుకోవడానికి పోడియం పార్కింగ్ రూల్స్ వీలు కల్పించనున్నాయి. రాష్ట్రంలో అండర్ గ్రౌండ్ పార్కింగ్‌ను నిషేధించలేదని, కొత్తగా పోడియం పార్కింగ్ రూల్స్‌ను మాత్రమే అమల్లోకి తెచ్చినట్టు పురపాలక శాఖ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. నేషనల్ బిల్డింగ్ కోడ్, 2016 కు అనుగుణంగా, పోడియం అంతస్తులను పార్కింగ్ కోసం అనుమతించాలని కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడై) ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడంతో పోడియం పార్కింగ్ కోసం నిబంధనలు సవరిస్తూ ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది.

కాగా పోడియం ఫ్లోర్ గరిష్ట ఎత్తు 15 మీటర్లు ఉండాలి. భవన నిర్మాణ నియమావళి, అప్రోచ్ రోడ్డు వైశాల్యం ఆధారంగా భవనం ఎత్తు ఉండాలి. పదెకరాలకు పైబడిన స్థలంలో నిర్మించే భవనాల్లో తప్పనిసరిగా ఒకటి కంటే ఎక్కువ పోడియం ఫ్లోర్లు ఉండాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. భవనం ఎత్తు, సెట్ బ్యాక్స్ లెక్కించే సమయంలో పోడియం ఫ్లోర్ల ఎత్తును పరిగణనలోకి తీసుకోకుండా మినహాయింపు కల్పించారు. 55 మీటర్ల వరకు ఎత్తు గల భవనం విషయం లో 12 మీటర్ల టర్నింగ్ రేడియస్‌తో 7 మీటర్ల సెట్ బ్యాక్ తప్పనిసరి. రెండు పోడియం బ్లాక్‌ల మధ్య అగ్నిమాపక అవసరాలకు వినియోగించే మార్గం (ఫైర్ డ్రైవ్ అవే) 7 మీటర్లు ఉండాలి. 55 మీటర్లకు మించి ఎత్తు కలిగిన భవనాల విషయంలో 14 మీటర్ల టర్నింగ్ రేడియస్‌తో 7 మీటర్ల సెట్‌బ్యాక్ తప్పనిసరి. పోడియం బ్లాక్‌ల మధ్య అగ్నిమాపక అవసరాలకు వినియోగించే మార్గం (ఫైర్ డ్రైవ్ అవే) 9 మీటర్లు ఉండాలి. పోడియంపై ఉండే భవనం సెట్ బ్యాక్‌లు బిల్డింగ్ రూల్స్‌కు అనుగుణంగా ఉండాలి. పోడియానికి వదిలిన సెట్‌బ్యాక్‌ను సైతం భవనం సెట్‌బ్యాక్‌లో భాగంగా పరిగణిస్తారు. పోడియం ఫ్లోర్లను అనుమతిస్తే బేస్‌మెంట్/సెల్లార్ ఫ్లోర్ల సంఖ్యపై ఆంక్షలు ఉంటాయి. కమర్షియల్ భవనాల విషయంలో మూడు బేస్ మెంట్, నివాస భవనాల విషయంలో రెండు బేస్ మెంట్స్ మాత్రమే అనుమతిస్తారు. పోడియం సెట్‌బ్యాక్‌లకు సమాన రీతిలో బేస్ మెంట్స్ సెట్‌బ్యాక్స్ ఉండాలి. పోడియం ఫ్లోర్లను ప్రత్యేకంగా పార్కింగ్ కోసమే వినియోగించాలి. అయితే, విజిటర్స్ లాబీలు, డ్రైవర్ల కోసం వేయిటింగ్ రూమ్స్, టాయిలెట్ల సదుపాయాన్ని కల్పించవచ్చు. విజిటర్స్ లాబీల కోసం గరిష్టంగా 2%, డ్రైవర్లకు సదుపాయాల కోసం గరిష్టం 10 శాతం ఫ్లోర్ ఏరియాను మాత్రమే వినియోగించాలి. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తీసుకున్నాక పోడియం పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాన్ని వేరే అవసరాల కోసం దుర్వినియోగం చేస్తే, ఆ స్థలాలను సంబంధిత పురపాలిక జప్తు చేసుకుని తన పేరు మీద రిజిస్టర్ చేసుకుంటుంది. ఈ మేరకు ఉత్తర్వుల్లో కూడా పేర్కొన్నారు.



## రియల్ ఎస్టేట్‌రంగంలో అడుగెట్టిన వారెన్ బఫెట్



ప్రపంచంలోనే సుప్రసిద్ధ ఇన్వెస్టర్ వారెన్ బఫెట్‌కు చెందిన బెర్క్‌షైర్ హాత్‌వే హోం సర్వీసెస్ కంపెనీ రియల్ ఎస్టేట్ రంగంలో అడుగుపెడుతోంది. హైదరాబాద్‌తో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించనున్నది. ఇక్కడ కార్యకలాపాలు నిర్వహించేందుకు మరో బ్రోకరేజ్ సంస్థ ఒరెండాతో జతకట్టింది. 'బెర్క్‌షైర్ హాత్‌వే హోం సర్వీసెస్ ఒరెండా ఇండియా' పేరుతో సంయుక్తంగా కీలక రియల్టీ మార్కెట్లైన హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన నగరాల్లో సేవలు అందించనున్నట్టు సంస్థ ప్రకటించింది. 2030 కల్లా 1 ట్రిలియన్ డాలర్లకు చేరనున్న దేశ రియల్టీ మార్కెట్లో బెర్క్‌షైర్ హాత్‌వే విస్తరిస్తున్నందుకు సంతోషంగా ఉందని, వెయ్యికిపైగా రియల్ ఎస్టేట్ నిపుణులతో ఇక్కడ బృందాన్ని ఏర్పాటుచేస్తున్నామని హోం సర్వీసెస్ చైర్మన్ గినో తెలిపారు.

## టౌన్‌షిప్‌ల ఏర్పాటుకు చర్యలు – నితిన్ గడ్కరీ



దేశంలో రియల్ ఎస్టేట్‌రంగానికి ఊతమిచ్చేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా జాతీయ రహదారులకు సమీపంలో పారిశ్రామిక సమూహాలు, లాజిస్టిక్స్ పార్క్‌లు, స్మార్ట్ పట్టణాలు, టౌన్‌షిప్‌ల నిర్మాణానికి అనుమతి కోరుతూ కేబినెట్ నోట్‌ను తయారు చేసినట్టు కేంద్ర రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచస్థాయి ప్రమాణాలు, హంగులతో రహదారుల నెట్‌వర్క్‌ను నిర్మించాలన్న లక్ష్యంతో ఉన్నట్టు చెప్పారు. ప్రస్తుత రహదారుల ప్రాజెక్టులను విక్రయించేందుకు ప్రణాళికను కూడా సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు. 400 ప్రాంతాల్లో రహదారుల పక్కన సౌకర్యాలను కల్పిస్తున్నట్టు చెప్పారు. మౌలిక సదుపాయాల నిధులను ఈ ఏడాది 34 శాతం పెంచిందనీ, రూ. 5.54 లక్షల కోట్లు మేర పెంచినట్టు చెప్పారు. మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు పెరగడం వల్ల కరోనా మహమ్మారి సమయంలో ఉపాధిని సృష్టించడానికి సహాయపడుతుందని గడ్కరీ పేర్కొన్నారు.

కాగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకున్న టౌన్‌షిప్‌ల కారణంగా ఆయా ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి అవకాశాలు ఎక్కువవుతాయని రియల్ ఎస్టేట్ నిపుణులు పేర్కొంటున్నారు.

# ఫార్మాసిటీతో రియల్ ఎస్టేట్ జోరు...
# భూములకు పెరిగిన డిమాండ్

హైదరాబాద్ నగరం అంతర్జాతీయ సంస్థలకు కేంద్రంగా మారడం, అన్నిరంగాల్లోనూ ముఖ్యంగా ఫార్మారంగంలో, ఐటీరంగంలో హైదరాబాద్ ఖ్యాతి అంతర్జాతీయంగా పేరు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దేశంలోని ఇతర రాష్ట్రాలవారు, ఇతర సంస్థల్లో ఉద్యోగం చేస్తున్నవారు హైదరాబాద్‌ను తమ నివాస కేంద్రంగా మార్చుకుంటున్నారు. దాంతో ఇక్కడ రియల్ ఎస్టేట్‌కు మంచి డిమాండ్ ఉంది. అలాగే మెట్రో రైల్, ఔటర్ రింగ్ రోడ్‌లతో గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందిన హైదరాబాద్‌కు రీజినల్ రింగ్ రోడ్, ఫార్మా సిటీలు మణిహారంగా రీజినల్ రింగ్ రోడ్, ఫార్మా సిటీలు మణిహారంగా మారనున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫార్మాసిటీ ఆర్‌ఆర్‌ఆర్‌కు సమీప దూరంలోనే ఉండటంతోపాటు శ్రీశైలం, నాగార్జునసాగర్ రెండు జాతీయ రహదారులకు అనుసందానమై ఉంది. దీంతో ఈ హైవే ప్రాంతాలలో రియల్ బూమ్ పరుగెడుతోంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ)తో పాటు ఫార్మా కంపెనీలకు కూడా హైదరాబాద్ పుట్టిల్లు. దేశంలోని బల్క్ డ్రగ్ ఉత్పత్తిలో 40 శాతం వాటాతో బల్క్ డ్రగ్స్‌కు క్యాపిటల్‌గా పేరొందిన హైదరాబాద్.. కోవిడ్ 19 వ్యాక్సిన్ అభివృద్ధితో అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ నగరం ప్రఖ్యాతిగాంచింది. ఇప్పటికే నగరంలో 50 బిలియన్ డాలర్ల విలువ చేసే 800లకు పైగా లైఫ్‌సైన్సెస్ కంపెనీలు ఉన్నాయి. యాచారం, ముచ్చర్ల, కందుకూర్, కడ్తాల్ మండలాల పరిధిలో 19,333 ఎకరాల్లో ఫార్మాసిటీ విస్తరించి ఉంటుంది. ఇందులోనే 50 ఎకరాలలో లైఫ్‌సైన్సెస్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 600 ఎకరాల్లో టౌన్‌షిప్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం ఇప్పటికే చర్యలు చేపట్టింది.

ఏ ప్రాంతంలోనైనా సరే పారిశ్రామిక అభివృద్ధి జరిగితే దానిచుట్టూ 30 కి.మీ. వరకు రెసిడెన్షియల్ డెవలప్‌మెంట్ శరవేగంగా జరుగుతుంది. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ హైటెక్ సిటీనే. రెండు దశాబ్దాల క్రితం మాదాపూర్‌లో ఐటీ కంపెనీల ఏర్పాటుతో కొండాపూర్ గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు ఎలాగైతే అభివృద్ధి జరిగిందో సేమ్ అలాంటి అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా ఫార్మాసిటీ ప్రాజెక్ట్ మారనుందని ఫార్మాసిటీకి చుట్టుప్రక్కల ఉన్న ప్రాంతాలు మంచి డిమాండ్‌ను కలిగి ఉంటాయని సమూహా ప్రాజెక్టు ఎండీ మల్లికార్జున్ కుర్రా మా ప్రతినిధికి తెలిపారు.

**యాచారం ఏరియాకు మంచి డిమాండ్**

ఫార్మాసిటీ కొలువుదీరనున్న మండలాలలో యాచారం మండలం ఒకటి. ఈ ప్రాంతం అమెజాన్ డేటా సెంటర్‌తో పాటు ఎలిమినేడు ఏరోస్పేస్, ఆధిభట్ల, ఐటీ హబ్, ఇబ్రహీంపట్నం బీడీఈఎల్ కంపెనీలకు చేరువలో ఉంది. దీంతో ఈ ప్రాంతం భవిష్యత్తులో మరొక ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌గా అభివృద్ధి చెందటం ఖాయమని పరిశీలకులు అంటున్నారు. రీజినల్ రింగ్ రోడ్ యాచారం మీదుగానే వెళుతుండటంతో ఈ ప్రాంతంలో భూముల ధరలు ఇప్పుడు బాగా పెరిగాయి. గతంలో ఎకరం రూ.75-80 లక్షలు ఉండగా.. ఆర్‌ఆర్‌ఆర్ ప్రకటనతో కోటిన్నరకు పైగానే చెబుతున్నారని కొందలు తెలిపారు. కరోనా వ్యాప్తి నేపథ్యంలో భౌతికదూరం అనివార్యమైంది. దీంతో ప్రధాన నగరంలో ఇరుకిళ్ల మధ్య ఉంటూ ఇబ్బందులు పడే బదులుగా నగరానికి దూరమైనా సరే పచ్చని, ప్రశాంతమైన వాతావరణంలో నివాసం ఉండేందుకు కొనుగోలుదారులు ఆసక్తి



మల్లికార్జున్ కుర్రా, ఎండీ సమూహా ప్రాజెక్ట్స్

చూపిస్తున్నారు. ఓఆర్ఆర్, మెట్రోలతో శివారు ప్రాంతాల నుంచి ప్రధాన నగరానికి ప్రయాణం సులువైంది కాబటి దూరమైనా సరే ప్రశాంత వాతావరణంలో ఉండాలని కోరుకుంటున్నారు. అదే సమయంలో అభివృద్ధికి ఆస్కారం ఉండే ప్రాంతాలు, తక్కువ సమయంలోనే పెట్టిన పెట్టుబడి రెట్టింపయ్యే ప్రాంతాలలో స్థలాలను గృహాలను కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఫార్మాసిటీకి పరిసర ప్రాంతాలకు విపరీతమైన గిరాకీ ఏర్పడింది.










# ఆచార్య... మీ ముందుకు వస్తున్నారు

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి-కొరటాల శివ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న 'ఆచార్య' త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. కరోనా కారణంగా ఆగిపోయిన షూటింగ్‌ను మళ్ళీ ప్రారంభించి షూటింగ్ కంప్లీట్ చేయనున్నారు. కాగా ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఈ సినిమా షూటింగ్ దాదాపుగా చివరిదశలో ఉంది. ఆచార్య సినిమా గత ఏడాది లోనే ముగిం చాలని భావించినా కరోనా వల్ల వాయిదా పడింది. సరే ఈ ఏడాది ఆరంభంలో షూటింగ్ పూర్తి చేసి మే నెలలో విడుదల చేయాలనుకుంటే సెకండ్ వేవ్ కారణంగా వాయిదా పడింది. మిగిలిన షూటింగ్ పూర్తి చేయనున్నారు. ఈనెల షూటింగ్ ను ముగించడమే కాకుండా వెంటనే నిర్మాణానంతర కార్యక్రమాలు కూడా పూర్తి చేస్తారని తెలుస్తోంది. దసరా సీజన్ లో ఈ సినిమాను విడుదల చేయాలని మొదట భావించినా కూడా ఆ సమయంలో ఇతర సినిమా లు పెద్ద ఎత్తున విడుదల అయ్యే అవకాశం ఉంది. కనుక ముందుగానే అంటే ఆగస్టులోనే సినిమాను విడుదల చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారట. జులై మూడవ వారం నుండి థియేటర్లు ఓపెన్ అవుతాయని.. ఆగస్టు మొదటి వారంకు థియేటర్లు నూరు శాతం ఆక్యుపెన్సీతో నడుపుకునేందుకు ప్రభుత్వాలు అనుమతులు ఇస్తాయని నమ్మకంతో ఇండస్ట్రీ వర్గాల వారు ఉన్నారు. అందుకే థియేటర్లు ఓపెన్ అయిన వెంటనే అంటే ఆగస్టులోనే ఆచార్యను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారట. సెప్టెంబర్ మరియు అక్టోబర్ లో మళ్లీ కరోనా థర్డ్ వేవ్ అంటూ వార్తలు వస్తున్నాయి. కనుక థర్డ్ వేవ్ కంటే ముందుగానే ఈ సినిమాను థియేటర్ల ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేస్తే ఒక పనైపోతుందని మేకర్స్ భావిస్తున్నారట.





రామ్ చరణ్ ఈ సినిమాలో కీలక పాత్రను పోషించడం మొదలుకుని సోను సూద్ విలన్‌గా నటించడం.. ఐటెం సాంగ్ రెజీనా చేయడం ఇలా ప్రతి విషయం వల్ల ఆచార్యపై అంచనాలు పెరి గాయి. ఇంతగా అంచనాలు ఉన్న ఆచార్య సినిమా ఆగస్టులో రావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు. టార్గెట్ ఆగస్టుగా రెడీ అవుతున్న ఆచార్య అనుకున్న తేదీకి వస్తుందా అనేది చూడాలి. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. చిరంజీవికి జోడీగా కాజల్ అగర్వాల్ నటించగా రామ్ చరణ్ కు జోడీగా ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్ గా నటించింది. పెద్ద ఎత్తున అంచనాలున్న ఆచార్య సినిమాకు మణిశర్మ అందించిన పాటలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయనే నమ్మకం వ్యక్తం అవుతోంది. ఇప్పటికే విడుదల అయిన లాహె లాహె పాట యూట్యూబ్ తో పాటు అన్ని ప్లాట్ ఫామ్స్ పై రికార్డు స్థాయిలో వ్యూస్ మరియు ప్లే స్ ను దక్కించుకుంది.

కరోనా సెకండ్ వేవ్ కాస్త శాంతించడంతో సినిమా థియేటర్లు తెరిచిన వెంటనే తమ సినిమాలను విడుదల చేసేందుకు నిర్మాతలు సిద్ధమయ్యారు. 'లవ్‌స్టోరీ' అందరికన్నా విడుదలకు సిద్ధంగా ఉంది. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటించిన ఈ సినిమాకు శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించాడు. ఏప్రిల్ నెలలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా కరోనా కారణంగా వాయిదా పడింది. ఇప్పటికే 'లవ్ స్టోరీ' సినిమాలోని 'సారంగధరియా' పాట ఎంతో ప్రేక్షకాదరణ పొందింది. యూట్యూబ్‌లో ఈ పాటకు ఎన్నో మిలియన్ వ్యూస్ వచ్చాయి. అమిగోస్ క్రియేషన్స్‌పై తెరకెక్కిన ఈ సినిమాను కె నారాయణదాస్ నారంగ్, పి.రామ్మోహన్ రావు సంయుక్తంగా నిర్మించారు. పవన్ సంగీతాన్ని అందించారు.




## తాప్సిరాక... మిషన్ ఇంపాజిబుల్

ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ సినిమాతో సూపర్ డూపర్ హిట్ ని అందుకున్నాడు దర్శకుడు స్వరూప్. ప్రస్తుతం మిషన్ ఇంపాజిబుల్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచి కూడా ఈ సినిమాపై అంచనాలు ఎక్కువవుతున్నాయి. అయితే తాజాగా ప్రముఖ నటి తాప్సి పన్ను సినిమా షూటింగ్ లో జాయిన్ అయ్యారు. దీంతో సినిమాపై అంచనాలు మరింత ఎక్కువయ్యాయి. తాప్సి మొదటి నుంచి కూడా డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ వస్తున్నారు. కాగా ఇప్పుడు ఈ సినిమాలో తాప్సీ జాయిన్ కావడం పట్ల ఆసక్తి నెలకొంది. ఇక ఈ సినిమాను నిరంజన్ రెడ్డి, అన్వేష్ రెడ్డిలు మ్యాట్నీ ఎంటర్టైన్మెంట్ పతాకంపై నిర్మిస్తున్నారు.



# ఈ హీరోయిన్‌ల రూటే వేరు...!







నాటి హీరోయిన్‌లు ఒక్క సినిమాలకే పరిమితమైతే నేటి హీరోయిన్‌లు మాత్రం అవకాశం ఉన్నచోట్ల అంతా తమ ప్రతిభను ప్రదర్శించి తమ స్థానాలను పదిలపరుచుకున్నారు. మరోవైపు తమ ఇమేజ్‌ను దీపం ఉండగానే చక్కబెట్టుకుంటున్నారు. అగ్రకథానాయికలు పారితోషికం సరిగా కుదిరితే ఓటీటీలలో కూడా నటించేందుకు ముందుకు వస్తున్నారు. స్టార్ హీరోయిన్లు సమంత, కాజల్, తమన్నా బాలీవుడ్ నాయికల తరహాలోనే భారీ ఓటీటీ ప్రాజెక్టుల్లో నటిస్తున్నారు. సమంత ఫ్యామిలీ మ్యాన్ 2 తో పెద్ద సక్సెస్ కాగా.. తమన్నా థ్రిల్లర్ బేస్డ్ సిరీస్ లో నటించి మెప్పించారు. కాజల్ కూడా ఓటీటీలో అడుగుపెట్టారు. కాజల్ అగర్వాల్ ఓ టీవీ షో కూడా చేసేందుకు సన్నాహకాల్లో ఉన్నారు. ఇప్పటికే సమంత ఆహాలో సామ్ జామ్ లాంటి కార్యక్రమంతో ఆకట్టుకోగా.. తమన్నా కూడా టీవీ షో చేస్తూ ఆకట్టుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఇప్పుడు అదే బాటలో కాజల్ కూడా టీవీ షో చేసేందుకు ఆసక్తిగా ఉన్నారు. కాజల్ ఓ వైపు కథానాయికగా నటిస్తున్నా ఇతర మార్గాల్లోనూ కెరీర్ ని బిజీగా మలుచుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇప్పటికే కాజల్ తమిళంలో ఓ వెబ్ సిరీస్ చేసారు.

# అభిమానులమాటే నారప్ప మాటంట ...

తమిళంలో ధనుష్ నటించిన అసురన్ సినిమాకు రీమేక్‌గా విక్టరీ వెంకటేష్ హీరోగా శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం నారప్ప. వెంకటేష్ సరసన ప్రియమణి హీరోయిన్‌గా నటిస్తోంది. అయితే ఈ సినిమా ఓటిటిలో రిలీజ్ చేయనున్నట్లు వార్తలు రావడంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ థియేటర్‌లో రిలీజ్ చేయాలని కోరారు. దీంతో దర్శక నిర్మాతలు కూడా నారప్ప ను మొదట థియేటర్స్ లో రిలీజ్ చేయాలనే పునరాలోచనలో పడ్డారట. థియేటర్స్ లో ఖచ్చితంగా మంచి కలెక్షన్లు సాధించే అవకాశం ఉందనే ఆశాభావంతో ఉన్నారట. పరిస్థితులు బాగుంటే వెంకీ మామ థియేటర్స్ లో సందడి చేయడం ఖాయం





## ఆర్ఆర్ఆర్

# రాజమౌళి అనుకున్న తేదీకే



బాహుబలి సినిమా తర్వాత ఎంతో ప్రతిష్టాత్మకంగా రాజమౌళి ఆర్ఆర్ఆర్ సినిమాను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. కరోనా కారణంగా ఈ సినిమా రిలీజ్ విషయంలో అనుమానాలు ఉన్నప్పటికీ రాజమౌళి తాను అనుకున్న సమయానికే ఈ సినిమాను రిలీజ్ చేయాలని భావిస్తున్నట్లు కనిపిస్తోంది. అందులో భాగంగానే మిగిలిన చిత్రం షూటింగ్‌ను త్వరలోనే ప్రారంభిస్తున్నారని వార్త వచ్చింది. ఈ సినిమాలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ కొమరం భీం గా, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అల్లూరి సీతారామరాజు గా కనిపించబోతున్నారు. షూటింగ్ ఆగస్టు నెల వరకు ఉంటుందని తెలుస్తోంది. ఇదిలావుండగా మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఒక్కోటి జరుగుతూ వస్తున్నాయి. కాబట్టి అనుకున్న సమయానికి అనుకున్నట్టుగానే అక్టోబర్ 13 నాటికి సినిమాను రిలీజ్ చేసేలా దర్శక నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారట. ఇక యూనిట్ సభ్యుల ప్లానింగ్ చూస్తుంటే ఫ్యాన్స్ కూడా ఆర్ఆర్ఆర్ రిలీజ్ విషయంలో ఎటువంటి సందేహాలు పెట్టుకొనక్కరలేదని అర్థం అవుతుంది.

# జూలై చివరి వారం రానున్న సినిమాలు...ప్రేక్షకులను మెప్పిస్తాయా?

టాలీవుడ్‌కు సమ్మర్ సీజన్ ఎంతో ముఖ్యమైంది. ఆ సీజన్‌లో ఎన్నో సినిమాలు విడుదలవుతుంటాయి. కాని కరోనా కారణంగా చాలాసినిమాలు సమ్మర్‌లో తమ సినిమాలను రిలీజ్ చేయలేకపోయాయి. ప్రస్తుతం కరోనా ప్రభావం తగ్గినట్లు కనిపిస్తుండటం, ప్రభుత్వం కూడా లాక్‌డౌన్ ఎత్తివేయడంతో తమ సినిమాలను విడుదల చేసేందుకు ముందుకు వస్తున్నారు. 'లవ్ స్టోరీ' 'టక్ జగదీష్' 'విరాట పర్వం' 'సీటీమార్' ' ఎస్ఆర్ కళ్యాణమండపం' 'రిపబ్లిక్' వంటి సినిమాలను రిలీజ్ చేసే అవకాశం ఉందని అంటున్నారు.

అక్కినేని నాగచైతన్య - సాయి పల్లవి హీరోహీరోయిన్లుగా నటించిన ప్రేమకథా చిత్రం "లవ్ స్టోరీ". శేఖర్ కమ్ముల ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. సోనాలి నారంగ్ సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పీ - అమిగోస్ క్రియేషన్స్ బ్యానర్స్ పై కె.నారాయణదాస్ నారంగ్ - పి.రామ్మోహన్ రావు కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. జూలై 30న 'లవ్ స్టోరీ' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారని చెబుతున్నారు.










గోపీచంద్ - తమన్నా భాటియా కలిసి నటిస్తున్న సీటీమార్ చిత్రం కూడా జూలై చివరిలో లేదా ఆగస్టు మొదటివారంలో వస్తోంది. కబడ్డీ నేపథ్యం లో దర్శకుడు సంపత్ నంది ఈ చిత్రాన్ని రూపొం దించారు. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై చిట్టూరి శ్రీనివాసరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

నాని - డైరెక్టర్ శివ నిర్వాణ కాంబినేషన్ లో రూపొందిన చిత్రం "టక్ జగదీష్". షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి - హరీష్ పెద్ది ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ముందుగా ఏప్రిల్ 23న ఈ సినిమాని విడుదల చేయాలనుకున్నారు. కానీ కోవిడ్ సెకండ్ వేవ్ నేపథ్యంలో వాయిదా వేశారు. అయితే ఇప్పుడు పరిస్థితులు చక్కబడటంతో ఆగస్ట్ సెకండ్ వీక్ లో థియేటర్లలోకి తీసుకురావాలని చూస్తున్నారట.

కిరణ్‌అబ్బవరం - ప్రియాంకా జవాల్కర్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న తాజా చిత్రం ఎస్ఆర్ కళ్యాణమండపం సినిమాని ఆగస్ట్ మొదటి వారంలో విడుదల చేయాలని భావిస్తున్నారట.

అక్కినేని అఖిల్ - బొమ్మరిల్లు భాస్కర్ కాంబోలో తెరకెక్కుతున్న 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్'.. సాయి తేజ్ - దేవకట్టా కలిసి చేస్తున్న 'రిపబ్లిక్'.. రానా దగ్గుబాటి - వేణు ఉడుగుల కలయికలో రూపొందుతున్న 'విరాటపర్వం' చిత్రాలను సెప్టెంబర్ నెలలో విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. 'కేజీయఫ్: చాప్టర్ 2' మరియు బాలయ్య - బోయపాటిల 'అఖండ' వినాయక చవితి ఫెస్టివల్ సీజన్‌లో రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు.













TRIPURA
CONSTRUCTIONS
www.tripuraconstructions.com
sales@tripuraconstructions.com
hmda
Growing Global
TRIPURA's
Green
ALPHA
TELLAPUR
Near Manthan International School, Hyd.
VERTICAL
FOREST
THEMED
TOWNSHIP
2&3 BHK
FLATS
+91 - 7304025025


TRIPURA
Landmark-III
A MILESTONE OF A HOME
@ Bowrampet, Hyd
+91 - 9912969593
3BHK DUPLEX
VILLAS

RNI APTEL/ 2010 / 34498

NCC WISHES A PROMISING BRIGHTER NEW YEAR
HAPPY 2021 NEW YEAR

READY TO MOVE-IN



Toll-Free: **767-100-4000**

NCC Urban

## Enjoy Our Extended Special Offer New Blocks - 7 & 12

**PAY LITTLE**
**10% NOW**

**AVAIL MAX**
**80% LOAN**

**COMPLETE PAY**
**10% HANDOVER**

6 Blocks are Vibrant with Residents
Block-7 & 12 are open for Bookings

# NCC URBAN ONE
@ NARSINGI CIRCLE

Integrated township with gated community residential and commercial at the most happening place Narsingi Circle

RERA No: Po2400000379 For Blocks - 6, 8 & 12

| 3 & 4 BHK Luxury Units | All Premium Facilities | Excellent Lobbies Wide Corridors | Spacious Floor Plans | Lush Greens | Clubhouse with Amenities |
|---|---|---|---|---|---|

Block-5 in Hand Over Process
Block-6 is Nearing Completion
Blocks - 7 & 12 are Open for Bookings

Terms & Conditions Apply. Offer Valid Immediate Bookings Only.

Premium Confominiums of
4 BHK Simplex & 5 BHK Duplex

NCC Urban Gardenia
@ GACHIBOWLI

ONLY FEW UNITS AVAILABLE



Contact: **99498 33255, 80083 00381, 91001 77728, 70329 97961**
saleshyd@nccurban.com | www.nccurban.com

Hyderabad | Bengaluru | Chennai | Guntur | Kochi | Ranchi